జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నిజామాబాద్

ఆదివారం 16 జూన్ 2024 పేజీలు 8



వానాకాలం సీజన్ ప్రారంభమైంది. తొలకరి పలకరించడంతోపాటు నైరుతి రుతుపవనాల ప్రభావంతో అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో సాగుకు రైతులు ఉపక్రమిస్తున్నారు. పంటల సాగులో మేలైన విత్తనాలు ఎంపిక చేసుకోవడం ఎంతో ప్రధానం. కానీ తరచూ నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతూనే ఉన్నారు.




- మేలు రకంతో అధిక దిగుబడులు
- నకిలీ విత్తనాలపై అప్రమత్తత అవసరం



## జాడలేని వాన

- మొలకెత్తని పత్తి, మొక్కజొన్న విత్తనాలు
- ఆందోళనలో రైతాంగం ఇంకా నమోదు కాని సగటు వర్షపాతం

**నిజామాబాద్ జూన్ 14 :** ఉంటే అతివృష్టి.. లేదంటే అనావృష్టి అన్నట్లుగా ఉంది జిల్లాలోని రైతుల పరిస్థితి. ముందుగా కురిసి మురిపించిన వర్షాలు చూసి కొందరు రైతులు విత్తనాలను సిద్ధం చేసుకున్నారు. సాగు పనులు ముమ్మరంగా చేపట్టారు. అంతా సవ్యంగా సాగుతుందనుకున్న సమయంలో వరుణుడు మొహం చాటేశాడు. వర్షాకాలం ప్రారంభమై 12 రోజులు గడుస్తున్నా చినుకుజాడ లేదు. ఇప్పటికే పనులు మొదలు పెట్టిన, సాగుకు సిద్ధమవుతున్న రైతులు వర్షాలు కురవకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. హుస్నాబాద్ డివిజన్‌లో సాగు చేసిన పంటలు ఇప్పుడు నీరు లేక వాడిపోతున్నాయి. డివిజన్‌లోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, బెజ్జంకి, మండలాల్లోని కొన్ని మండలాల్లో నైరుతి రుతుపవనాల ప్రభావంతో మొదట ఓ మోస్తరు వర్షం కురిసినా.. జిల్లా వ్యాప్తంగా ఇంకా సగటు వర్షపాతం నమోదు కాలేదు. జూన్‌లో 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ప్రస్తుతం 53.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సిద్దిపేట జిల్లాలోని కొన్ని మండలాల్లో సగటు వర్షపాతం కంటే తక్కువగా నమోదైంది. ఇక ఈ వానాకాలంలో 5.51లక్షల ఎకరాల్లో సాగు అంచనా వేయగా ప్రస్తుతం 21 వేల ఎకరాల్లో మాత్రమే సాగైంది. వర్షాలు లేక మొక్కజొన్న, పత్తి వాడిపోతుండగా, మరికొన్ని చోట్ల సగం విత్తనాలు భూమిలోనే ఉండిపోయాయి. వర్షాలు సకాలంలో కురవకపోతే పెట్టుబడి కూడా రాదని ఎకరాకు దాదాపు రూ.10వేల పైనే ఖర్చు చేశామని వాపోతున్నారు. ఇక కౌలు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది.

# బేస్ బాల్ ఇండియా పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు



**సిరికొండ, జూన్ 15 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్:** ఈ నెల 19 నుంచి 23 వరకు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో జరిగే జాతీయ స్థాయి మేజర్ లీగ్ బేస్ బాల్ ఇండియా-2024 కప్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల జట్టు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య తెలిపారు. గత ఏప్రిల్ మాసంలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ క్రీడా మైదానం హైదరాబాదులో జరిగిన హైదరాబాద్ రీజినల్ ఉభయ రాష్ట్రాల మేజర్ లీగ్ బేస్ బాల్ (ఎం. యల్. బి ) అండర్ 12 ఛాంపియన్ పోటీలలో సత్యశోధక్ పాఠశాల జట్టు విజేతగా నిలిచి, ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకోవడంతో జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిందన్నారు. జాతీయ స్థాయి కి ఎంపికైన పాఠశాల జట్టు విద్యార్థులను శనివారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య విద్యార్థులను ఉద్దేశించి మా మాట్లాడుతూ..... గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి పోటీలకు పాఠశాల జట్టు ఎంపికకావడం అభినందనీయమని, మంచి ప్రతిభా నైపుణ్యలను ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలుచుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాలు గంగారెడ్డి, పి. ఈ. టీ లు అనిల్ మరియు సంతోష్ లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 15 :-** బోధన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్దుర్కిలో పని చేసి గత మే నెలలో పదవి విరమణ పొందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చెల్లా శ్రీనివాస్ రెడ్డికి,బదిలిపై వెల్లిన ఉపాధ్యాయురాలు సుజాత కు పాఠశాల ఉపాధ్యాయులు,కల్దుర్కి గ్రామ పెద్దలందరూ కలసి శనివారం ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బోధన్ మండల విద్యా శాఖ అధికారి నాగనాథ్,మండల నోడల్ అధికారి నాగయ్య, వివిధ ఉపాధ్యాయ సంగ నాయకులు,గ్రామ పెద్దలు చెల్లా శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులుగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ నాయకులు అంబెల్లిశంకర్,ధనరాజ్, నెమ్లి సంజీవ్



కుమార్ ,సాయిలు ,శ్రీనివాస్, అబ్బయ్య,సంజీవ్,విశ్రాంత ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి గారు,గ్రామ పెద్దలు శరత్,లక్ష్మి రాజన్న,ప్రకాష్ పటేల్,గంగాధర్,అశోక్ మండల సి ఆర్ పి లు విజయ్,బాబు,అరవింద్ లు పాల్గొన్నారు.

## రోడ్లపై వెళ్తున్న కేజ్ వీల్లకు పట్టీలు అమర్చాలి



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 15 :-** రైతులు మండలంలోని గ్రామాల్లో బిటి రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టర్ కేజ్ వీళ్ళకు పట్టీలు అమర్చాలని పంచాయతీ రాజ్ ఏ ఈ సాయిలు రైతులకు సూచించారు. శనివారం బోధన్ మండలంలోని చిన్న మావంది గ్రామంలో రోడ్లపై వెళు_న్న ట్రాక్టర్ లను నిలిపివేసి కేజ్ వీళ్ళకు పట్టీలు అమర్చి నడిపించాలని సూచించారు. పట్టీలు అమర్చడం వల్ల బిటి రోడ్లు దెబ్బ తినకుండా ఉంటాయని అన్నారు.

## ఇసుకకు వేలంపాట నిర్వాణ



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 15** : ఇటీవల అక్రమంగా ఇసుక డంపింగ్ చేసిన నిల్వలను సీజ్ చేసిన వాటికి వేలంపాట నిర్వహించినట్లు తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ తెలిపారు. శనివారం రెంజల్ మండలం తహసిల్దార్ కార్యాలయంలో సీజ్ చేసిన 50 ట్రాక్టర్ల ఇసుకకు వేలంపాట నిర్వహించగా ఐదుగురు వ్యాపారస్తులు పాల్గొనగా అందులో ఒకరు 61500 రూపాయలకు కందకుర్తికి చెందిన ఇర్షన్ పటేల్ వేలంపాటలో దక్కించుకున్నట్లు తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి తరలిస్తే క్రిమినల్ కేసులు



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 15 :** గోవులను వాహ నాల్లో పరిణితికి మించి తరలించినట్లయితే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై ఈ సాయన్న సూచించారు. శనివారం రెంజల్ మండలంలోని సాతాపూర్ లోని పశువుల సంతలో ఎస్సై తనికి చేపట్టారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని గోవుల విక్రయాలు జరిగే వాటిలో ఆవులను విక్రయించినట్లయితే ఇరువురిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గోవులను వాహనాల్లో తరలించేటప్పుడు పరిమితికి మించి తీసుకువెళ్లినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ అన్నారు.

## విచారణ జరిపేంత వరకు ఇళ్ల నిర్మాణాలు నిలిపి వేయాలి

బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 15 :- బోధన్ మండలం ఏరాజ్ పల్లి గ్రామంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను నిలిపి వేయాలని ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్ ఆదేశించారు. గ్రామానికి చెందిన ప్లాట్లలో కొందరు ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. నిర్మాణాల పై ఫిర్యాదులు అందడంతో ఆర్డీఓ తహసీల్దార్ గంగాధర్ తో కలిసి పరిశీలించారు. మరో సారి విచారణ చేపట్టేంత వరకు నిర్మాణాలు జరప వద్దని అన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన



రుద్రూర్, జూన్ 15 (ప్రజా జ్యోతి) : మలేరియా మాస ఉత్సవాలలో భాగంగా శనివారం రుద్రూర్ మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం, గంగాపుత్ర సంఘంలో మలేరియా, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై మలేరియా నోడల్ ఆఫీసర్ రాజేందర్ అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు రవి, సుమతి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు గౌరీ, శిరీష, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం



**రుద్రూర్, జూన్ 15 (ప్రజా జ్యోతి)** : రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్) గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో నూతన ప్రధానోపాధ్యాయుడు మనోజ్ కుమార్ ను శనివారం గ్రామానికి చెందిన అత్కూరి మహేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలల్లోని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోనాయకులు మంత్రి నర్సయ్య, అత్కూరి పాపయ్య, దస్తగిరి,పాల్గొన్నారు

# సీఎంను కలిసిన ఆర్ఎంపి,పిఎంపి జిల్లా నాయకులు



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్:- 15:-** నిజామాబాద్ జిల్లా ఆర్ఎంపీ,పీఎంపీ జిల్లా నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం వారిపై జరుగుతున్న దాడులను సీఎం తో విన్నవించుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు జిల్లా,డివిజన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు కట్ట అశోక్,బోధన్ డివిజన్ అద్యక్షులు రాజగోపాల చారి,రుద్రూర్ మండల అద్యక్షులు శంకర్,ఉపాధ్యక్షులు విద్యాసాగర్,ఆర్ఎంపీ, పీఎంపి లు పాల్గొన్నారు.

# విత్తన ఎంపికే ప్రధానం

**- మేలు రకంతో అధిక దిగుబడులు**

**- నకిలీ విత్తనాలపై అప్రమత్తత అవసరం**

నిజామాబాద్ : జిల్లాలో పలు ప్రైవేటు విత్తన కంపనీలు నాణ్యత లేని విత్తనాలను ఆకర్షణీయమైన ప్యాకింగ్‌తో, నకిలీ లేబుళ్లతో రైతులను మోసం చేస్తున్నాయి. ఇటువంటి విత్తనాల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి. వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు తీసుకొని నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి దిగుబడులు సాదించాలి. మేలు రకం విత్తనాలను రైతులు కూడా ఉత్పత్తి చేసుకోవచ్చు. మంచి విత్తనం అంటే శుభ్రత, నాణ్యతతో పాటు బాగా మొలకెత్తే స్వభావం ఉండాలి. ప్రతీ రైతు తనకు తానే నాణ్యమైన విత్తనాలను తయారు చేసుకుంటే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చు. పరిశోధనా సంస్థల్లో వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యవేక్షణలో రూపొందించే బ్రీడర్ విత్తనం నుంచి ఫౌండేషన్ విత్తనాన్ని ఉత్పత్తి చేస్తారు. ఈ ఫౌండేషన్ విత్తనాల నుంచి సర్టిఫైడ్ విత్తనాలు ఉత్పత్తి అవుతాయి. రైతులు ఈ విత్తనాలను వాడాల్సి ఉంటుంది. సర్టిఫైడ్స్ సీడ్స్ జన్యుపరంగా మంచి లక్షణాలు ఉంటాయి. మొలకశాతం ఎక్కువగా ఉంటుంది. రోగ కారకమైన శిలీంధ్రాల బెడద ఉండదు. అలాంటి విత్తనాలతో పండించిన పంటల నుంచి విత్తనోత్పత్తి చేసుకొని పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు.

**టీజీ సీడ్స్ ఆధ్వరంలో విత్తనాలు పంపిణీ..**

వానాకాలం సీజన్‌లో రైతులకు అవసరమైన మేలురకం వరి, అపరాలు, పచ్చిరొట్ట విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం టీజీ సీడ్స్ సంస్థను ఏర్పాటు చేసింది. జిల్లాలోని పలు మండలాల్లో రైతులకు విక్రయించింది. ఆయా కేంద్రాల్లో వివిధ రకాల విత్తనాలను అందుబాటులో ఉంచింది. జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాలను ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై పంపిణీ చేసింది.


**కల్తీ కనిపెట్టకుంటే అంతే..**

ధర తక్కువగా ఉండే పురుగు మందులు, రసాయన ఎరువులను ఎక్కువ ధర ఉండే కంపెనీల పేరుతో వ్యాపారులు విక్రయిస్తున్నారు. చలామణిలో ఉన్న ఎరువులు, పురుగు మందులను పోలి ఉండేలా నకిలీలను విక్రయిస్తూ ఉంటారు. తేమఉన్న గడ్డ కట్టిన వాటిలో నాణ్యతా ప్రమాణాలు లోపిస్తాయి. గుళికలన్నీ ఒకే రంగులో ఉంటాయి. అన్యపదార్థం ఎరువులో కనిపిస్తే దాన్ని కల్తీగా గుర్తించాలి. యూరియా, కాలుష్యం, అమ్మోనియం, నైట్రేట్ ఇతర సంకీర్ణ ఎరువులు సాధారణంగా గుళికల రూపంలో ఉంటాయి. 15-15-15, 20-20-20రేణువుల రూపంలో మ్యూరేట్ ఆఫ్ ఫొటాషియం, సల్ఫేట్ ఎరువులు పొడిరూపంలో ఉంటాయి. అలా లేకపోతే వాటిని కల్తీగా గుర్తించాలి. యూరియా, అమ్మోనియం, సల్ఫేట్, జింకు సల్ఫేట్ స్వచ్ఛమైనదా లేదా తెలుసుకోవాలంటే ఎరువును ఒక చెంచా తీసుకొని 5మిల్లీ లీటర్ల శుభ్రమైన నీటి (డిస్టిల్డ్ వాటర్)లో కలిపితే స్వచ్ఛందంగా ఉండాలి. మ్యూరేట్ ఆఫ్ పొటాష్, అమ్మోనియం క్లోరైడ్ అయితే టీస్పూన్ ఎరువును 10మిల్లీలీటర్ల నీటిలో వేసి బాగా కలిపితే ఆ నీరు స్వచ్ఛంగా ఉండాలి.

**అప్రమత్తత అవసరం..**

అధికారులు సూచించిన పురుగుల మందులనే వాడాలి. లేబుల్ లేని మందు సీసాలు, డబ్బాలు, ప్యాకెట్లను కొనుగోలు చేయరాదు. మందుపేరు, రూపం, శాతం పరిమాణం జాగ్రత్తలు, విరుగుడు తయారు చేసిన సంస్థ గడువు తేదీ, రిజిస్ట్రేషన్ వివరాలను కొనుగోలు చేసేముందు పరిశీలించాలి. కొనుగోలు చేసిన డీలర్‌నుంచి సంతకం తీసుకోవాలి. మందు సీసాలు, డబ్బాలపై సీల్ సక్రమంగా లేకుంటే కొనుగోలు చేయకూడదు. లైసెన్సు లేని డీలర్లు సస్యరక్షణ మందులు విక్రయిస్తే వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలి. కొనుగోలు చేసిన ఎరువులకు తగిన బిల్లు తీసుకోవాలి. దానిని జాగ్రత్తగా భద్రపరచాలి. డీలర్ పుస్తకంలో విధిగా రైతులు సంతకం చేయాలి. మిషన్ కుట్టు ఉన్న ఉన్న సంచులనే కొనుగోలు చేయాలి. చేతి కుట్టు ఉంటే దానిపై సీల్ ఉందో లేదో గమనించాలి. బస్తాపై ఉత్పత్తిదారు వివరాలు ఉన్నది లేనిది గమనించాలి. కొత్తరకం విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ఆ విత్తనాలను ఇంతకుముందు తోటి రైతులు ఎవరైనా కొనుగోలు చేసి ఉపయోగించారా, చీడపీడల్ని తట్టుకునే సామర్థ్యం ఎంత వరకు ఉందనే విషయాలు తెలుసుకోవడం మంచిది. గతంలో దిగుబడులు ఎలా వచ్చాయనే విషయాన్ని కూడా తెలుసుకోవాలి.

# జల్లా పల్లి గ్రామంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎంఏ హకీమ్ జన్మదిన వేడుకలు





కోటగిరి, జూన్ 15, ప్రజాజ్యోతి పోతంగల్ మండలంలోని జల్లపల్లి ఆబాది, జల్లా పల్లి ఫారం, గ్రామాలలో మాజీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ ఎం ఏ హకీమ్ 60వ సంవత్సర పుట్టిన వేడుకలు గ్రామంలో యువ నాయకులు గ్రామస్తులందరూ కలిసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జల్లపల్లి ఫారం గ్రామంలో మాజీ సర్పంచ్ షేక్ ముక్తార్ గ్రామ పెద్దలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన పుట్టిన గ్రామానికి పేదలకు అభివృద్ధికి ఎంతగానో సహాయపడ్డాడని ఆయన అన్నారు గ్రామంలో స్కూల్ పిల్లలకు ప్లేట్ల పంపిణీ మధ్యాహ్న భోజన పథకానికి తన వంతు ఆర్థిక సాయం అందించారన్నారు రంజాన్ నెలలో ముస్లిం నిరుపేద కుటుంబాలకు రంజాన్ తుఫాను అందజేశారని వారన్నారు గ్రామస్తులు ఎవరైనా పేదవారు వెళ్లి సాయం కోరితే ఆయన తప్పకుండా చేస్తారని గ్రామస్తులు తెలిపారు గ్రామస్తులతో అన్ని పార్టీలకు అతీతంగా కలుపుకొని పోయే వ్యక్తిని గ్రామంలో ఒక మంచి గుర్తింపు ఉందని గ్రామస్తులు ఎవరైనా అడిగిన వారికి కాదనకుండా తనకు తోచినంత ఆర్థిక సహాయాన్ని అందజేస్తారని గ్రామస్తులున్నారు గ్రామాలలో ఆయనకు ఒక మంచి గుర్తింపు ఉందని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ నాయకులు ఏనుగుల రవీందర్ రెడ్డి ఆయన సేవలను చూసి ఆయనకు పార్టీలో ఏదైనా పోస్ట్ ఇప్పించగలరని గ్రామస్తులు కోరారు ఆయన పుట్టినరోజు సందర్భంగా గ్రామస్తులకు యువకులకు వివిధ పార్టీ నాయకులకు అందరికీ పుట్టినరోజు సందర్భంగా వేడుకలు పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

కోటగిరి పోతంగల్ ఉమ్మడి రెండు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయన మంచితనాన్ని చూసి పాత్రికేయులు అందరూ కలిసి ఆయన పుట్టినరోజు సందర్భంగా

ం పూలమాలతో సన్మాన?

# బోధన్ వాసవి,వనిత క్లబ్ ఆధ్వర్యంలో మేఘా హెల్త్ చెకప్ క్యాంప్

**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 15 :-** బోధన్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మేఘా హెల్త్ చెకప్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడ డాన్ టు డాస్క్ సూర్యోదయ ఆస్తమాన కార్యక్రమం బోధన్ వాసవి,వనిత క్లబ్ ల ఆద్వర్యంలో నిర్వహించినట్లు సంస్థ అధినేతలు తెలిపారు.హెల్త్ క్యాంప్ లో సుమారు 5 వేల రూపాయలు విలువ చేసే హెల్త్ చెకప్ ను ఉచితంగా నిర్వహించామని వాసవి క్లబ్ అద్యక్షులు డాక్టర్ మకరంద జాంకర్ తెలిపారు.అనంతరం శ్రీ నగరేశ్వర,శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయాల్లో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ కొత్త రవీందర్,ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మహజన్ రాణి,103 జిల్లా గవర్నర్ గాదె సుదర్శన్ గుప్తా,రీజినల్ ఛైర్ పర్సన్ బెంజుగం సతీష్,జోన్ చైర్మన్ బొంపల్లి రాజు,వాసవి క్లబ్ బోధన్ కార్యదర్శి డాక్టర్ సూర్య రావు,



కోశాధికారి డాక్టర్ సురేష్ వనిత క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ శాంతిశ్రీ,అంజలి జాంకార్,శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయ ప్రధాన కార్యదర్శి కంటాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాటపూర్ సంతలో కోటి రూపాయల వ్యాపారం



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 15 :** రెంజల్ మండలంలోని సాటపూర్ సంతలో శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా భారీ ఎత్తున కోటి రూపాయలకు పైగా వ్యాపారం కొనసాగినట్లు పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ తెలిపారు. మైనార్టీల ప్రాముఖ్యత ఏమైనటువంటి బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం పశువుల సంత కావడంతో ఉదయం నుండే వ్యాపారస్తులు, కొనుగోలుదారులు భారీ ఎత్తున రావడంతో పశువుల వ్యాపారం సుమారు 70 లక్షల నుండి కోటి రూపాయలకు పైగా కొనసాగినట్లు అంచనా వేసినట్లు అధికారులు తెలిపారు. గోవులు 20వేల నుండి సుమారు లక్ష 40 వేల వరకు వ్యాపారస్తులు సంతలో తీసుకువచ్చినట్లు సమాచారం. పశువులకు ధ్రువీకరణ పత్రాలను పశు వైద్యాధికారి విట్టల్ వైద్య బృందంతో కలిసి అందజేశారు. సంతలో ఆవుల విక్రయాలను జరగకుండా ఎస్సై సాయన్న ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.